
నిర్ణీత గడువులో పనులు పూర్తి



ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 14 నవంబరు, 2026 | పేజీలు :08

నిబంధనలకు పాతర..

అంటెండర్ చేతికి 250 మంది బాలికల బాధ్యత!



చేతులు తడిపితే చాలు.. అంటెండర్‌కూ వార్డెన్ ఇన్‌చార్జి ఆర్డర్..!

వార్డెన్ స్థానానికి గ్రేడెడ్ వర్కర్..

ప్రజాపక్షం/గూడూరు; 250 మందికి పైగా గిరిజన ఆడపిల్లలు .. వారి భద్రత ఆరోగ్యం చదువుకు జవాబుదారీగా ఉండాల్సిన అత్యంత కీలకమైన వసతి గృహం కానీ అక్కడ ఉన్నతాధికారుల నిర్వాకం ఇప్పుడు జిల్లా వ్యాప్తింగా హాట్ టాపిక్ మారింది. కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో ఇన్‌చార్జ్ బాధ్యతల అప్పగింత వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీస్తోంది. ఈ హాస్టల్‌లో పనిచేస్తున్న పూర్తిస్థాయి వార్డెన్(హెచ్‌డబ్ల్యుఒ) ఇటీవల మెడికల్ లీవ్‌పై వెళ్లారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్డెన్ సెలవుపై వెళితే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి గానీ సీనియర్ ఉపాధ్యాయులకు గానీ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించాలి కానీ కొత్తగూడ హాస్టల్ విషయంలో అధికారులు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కారు ఎలాంటి పరిపాలనా అనుభవం లేని అంటెండర్ స్థాయి గ్రేడెడ్ వర్కర్‌కు ఏకంగా వార్డెన్ స్థాయి పోషణ నిర్వహణ బాధ్యతలు కట్టబెట్టడం విస్మయానికి గురిచేస్తోంది.అనుభవం లేని కిందిస్థాయి ఉద్యోగికి ఇంత పెద్ద బాధ్యత అప్పగించడం వెనుక బలమైన రాజకీయ అధికారుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సదరు గ్రేడెడ్ వర్కర్‌కు అత్యంత సమీప బంధువు ఒకరు చక్రం తిప్పి అధికారుల చేయి తడిపి ఈ పోస్టింగ్ ఇప్పించారనే చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది. వందలాది మంది గిరిజన బాలికలు ఉండే చోట ఏదైనా అనుకొని సంఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారుల ఏకపక్ష నిర్ణయాలపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రత్యేక విచారణ జరిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు. నిబంధనలకు విరుధంగా ఇచ్చిన ఈ ఇన్‌చార్జ్ ఉత్తర్వులను వెంటనే రద్దు చేసి సీనియర్ ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలని తెరవెనుక చక్రం తిప్పిన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గిరిజన విద్యార్థినుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ వసతి గృహాలను నిర్వహిస్తుంటే క్షేత్రస్థాయిలో బాధ్యతల నిర్వహణలో ఇలాంటి వివాదాలు తలెత్తడం ఆందోళన కలిగిస్తోంది. ఒక వైపు విద్యార్థినుల భవిష్యత్తు మరోవైపు అధికారుల పరిపాలనా నిర్ణయాలు ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో ఈ వ్యవహారంపై ఉన్నతాధికారుల దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విచారణలో వాస్తవాలు బయటపడతాయా? బాధ్యతల అప్పగింతలో నిబంధనలు పాటించారా? అన్నది తేలాల్సింది

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత..!

వైద్యులు తక్కువ..
పని భారం ఎక్కువ
ఇబ్బందుల్లో రోగులు..
పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



ప్రజాపక్షం/ చెన్నారావుపేట : పేదలకు మెరుగైన వైద్యం అందించాల్సిన ప్రభు త్వ దవాఖానలో వైద్య సిబ్బంది లేక కొన్ని ఏండ్ల నుంచి ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ముప్పైమూడు గ్రామ పంచాయతీలకు అతిపెద్ద ఆరోగ్య కేంద్రం ఉంది. ఇదే ఆరోగ్య కేంద్రా పరిధిలో పదకొండు సబ్ సెంటర్లు ఉన్నాయి. ఆరోగ్య కేంద్రంలో పదకొండు సబ్ సెంటర్లలో ఇరవై రెండు మంది ఎఎన్ఎంలు ఉండాలి. కానీ కేవలం పదిమంది, అలాగే ఫార్మసిస్ట్, సీనియర్ అసిస్టెంట్, యుడిసి, ఇద్దరు సూపర్ వైజర్లు వైద్య సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో రోగులకు దూరం నుంచి ఆరోగ్య కేంద్రానికి రాలేకపోతున్నామని వాపోతున్నారు. ప్రధానంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత కారణంగా సమయానికి నాణ్యమైన వైద్యం, పరీక్షలు అందక ప్రైవేటు ఆసుపత్రులకు పోవాల్సిన దృష్టి ఏర్పడిందని రోగులు ఆరోపిస్తున్నారు. ఉన్న వైద్యులకు పని భారం ఎక్కువ కావడంతో వారు ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నామని వారు గుసగుసలాడుతున్నారు. ఉన్న పదిమంది ఆక్సిలరీ నర్స్ మిడ్ వైఫరీ లు లో ధర్నాలు ఉండడంతో ఉన్న వైద్యులు అదనపు భారం వేసుకొని విధులు నిర్వహిస్తున్నామని పలువురు వైద్య సిబ్బందె ముచ్చెట్టించుకుంటున్నారు. అలాగే ఆరోగ్య కేంద్రంలో ఏండ్ల నుంచి వైద్య సిబ్బంది లేరని జిల్లా ఉన్నత అధికారులు,ప్రజాప్రతినిధులకు తెలిసిన కూడా పట్టించుకోవడంలేదని రోగులు తమ బాధను వేడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని భర్తీ చేసి పేదలకు ప్రభుత్వ వైద్యం అందేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు


ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

కలెక్టర్లకు సిఎస్ సంజయ్ జాజ్జు ఆదేశం



ప్రజాపక్షం/ములుగు: రానున్న రబీ సీజన్‌లో నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు కలెక్టర్లను ఆదేశించారు. వరికి బదులుగా ఉద్యాన ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ, ధాన్యం కొనుగోళ్లు, విద్య, భూ సేకరణ, తదితర అంశాలపై సమీక్షించారు. ములుగు కలెక్టరేట్ నుండి కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు పాల్గొన్నారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల ప్రణాళిక సిద్ధం చేయాలని, సూక్ష్మ సేద్యం, పంటల వైవిధ్యీకరణ, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని సిఎస్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటల ప్రయోజనాలను రైతులకు వివరించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి, రైతులకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులను అవసరమైన భూసేకరణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, వీధి కుక్కల నియంత్రణకు నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో నీటి సంరక్షణ పనులకు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్‌డిఓ కృష్ణవేణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వరి పంటకే ఆంక్షలా...? బీరు, బ్రాందీ ఫ్యాక్టరీల సంగతేంటి?



ప్రజాపక్షం/నెక్కొండ: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, నీటి లభ్యత తగ్గితే అధికంగా నీటిని వినియోగించే వరి సాగుకు దూరంగా ఉండాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. నీటి పొదుపు అవసరమే..కానీ ఆ పొదుపు భారం ఒక్క రైతుల భుజాలపైనే ఎందుకు? అదే ఇప్పుడు సహజ కవి రాపాక శ్రీనివాస్ సంధిస్తున్న సూటి ప్రశ్న. పొలంలో చెమటోడ్చి అన్న పండించే రైతు వరి సాగు చేయకూడదా? మరి బీరు, బ్రాందీ తయారీ పరిశ్రమలకు నీటి వినియోగంపై ఎలాంటి నియంత్రణలు ఉంటాయి? పంటలకు నీళ్లు ఎక్కువవుతున్నాయనే కారణంతో రైతుకు ఆంక్షలు విధించే పాలకులు, మద్యం తయారీకి వినియోగించే నీటి విషయంలోనూ అదే నిబంధనలు అమలు చేస్తారా? అన్నది ఆయన ప్రశ్నలోని అంతరార్థం. నీటి సంక్షోభం వస్తే ముందుగా గుర్తొచ్చేది రైతు పండించే పంటేనా? పరిశ్రమల నీటి వినియోగం, ప్రత్యామ్నాయ నీటి వనరులు, వృథా అవుతున్న నీటిపై కూడా ప్రభుత్వానికి బాధ్యత లేదా? అన్న చర్చకు ఈ ప్రశ్నలు తెరలేపుతున్నాయి. నీటి పొదుపు నినాదం పొలాలకే పరిమితం కాకుండా అన్ని రంగాలకు సమానంగా వర్తించాలన్నదే రాపాక శ్రీనివాస్ ప్రశ్నలోని సామాజిక వ్యంగ్యం. వరి పంట వద్దంటారా? అయితే బీరు, బ్రాందీ పరిశ్రమల నీటి వినియోగంపై మీ విధానం ఏమిటీ? రైతుకు చెప్పే నీతులు పరిశ్రమలకు చెబుతారా?

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాపక్షం/జనగామటౌన్: జనగామ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నవంబర్ 14 నుంచి 20 వరకు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కార్యదర్శి ఎం సుధీర్ తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, పాటలు, రంగోళి పోటీలతో పాటు ప్రత్యేక పుస్తక ప్రదర్శన ఏ ర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. 6 ను ంచి 10వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారోత్సవాలనువిజయవంతంచేయాలని కోరారు.

గాజర్ల అశోక్‌కు ఎమ్మెల్యే పరామర్శ



ప్రజాపక్షం/చిట్యాల: గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటికి చేరుకున్న గాజర్ల అశోక్(ఐతు)ను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆయన నివాసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి గొర్రె సాగర్, మండల యువజన అధ్యక్షుడు తౌటం నవీన్, సీనియర్ నాయకుడుపెరుమాండ్ల రవీందర్‌గౌడ్, పాల్గొన్నారు.

నాగదేవతకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/గణపురం: నాగపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం పరశురాంపల్లి గ్రామంలోని నాగదేవత ఆలయాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దర్శించుకున్నారు. గ్రామస్తులతో కలిసి ఆలయానికి చేరుకున్న ఆయన నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగపంచమికి హిందూ సంప్రదాయంలో విశిష్ట స్థానం ఉందన్నారు. ప్రకృతి, పర్యావరణం, సకల జీవరాశులను గౌరవించాలనే సందేశాన్ని ఈ పర్వదినం అందిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంతో పాటు జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, పాడి పంటలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని నాగదేవతను ప్రార్థించినట్లు తెలిపారు.

ఈ నెల 15 నుండి 18 వరకు రైతు మహాసభలు



ప్రజాపక్షం/గోవిందరావుపేట: అఖిల భారత రైతు సంఘం మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గోవిందరావుపేట మండలంలో శుక్రవారం రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి రైతు సంఘం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పసర సిపిఎం పార్టీ కార్యాలయం నుండి చౌరస్తా వరకు 36వ అఖిల భారత కిసాన్ సభ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ 36 రైతు సంఘం జెండాలతో పసర చౌరస్తా వరకు నిర్వహించారు. అనంతరం పసర చౌరస్తా నుండి గోవిందరావుపేట చల్వాయి జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చల్వాయి గ్రామంలో రైతు సంఘం జెండాను మండల అధ్యక్ష కార్యదర్శులు తీగల ఆదిరెడ్డి గుండు రామస్వామి ఆవిష్కరించారు. ఈ సంవత్సరం రైతు లపరిస్థితి ప్రభుత్వ విధానాలతో అగమ్య గోచరంగా మారి ందని రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అందుకోసం ఈ నెల 15 నుండి 18 వరకు అఖిల భారత రైతు సంఘం కిసాన్ మహాసభలు నల్లగొండ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మహాసభలకు దేశం నలుమూలల నుండి కాకలు తీరిన రైతాంగ పోరాట నాయకులు హాజరవుతున్నారని 15వ తారీఖున లక్షలాదిమందితో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొదిల చిట్టిబాబు,సోమ మల్లారెడ్డి,క్యాతం నారాయణ,కన్నోజు సదానందం,కట్ట వెంకటేశ్వరరావు కొట్టే కృష్ణారావు వంక నాగేష్,కృష్ణ,అంబాల సాంబయ్య డాక్టర్ ఐలయ్య ,నాగరాజు,పుప్పాల రాజన్న,యానాల ధర్మారెడ్డి,గాజుల బిక్షపతి,గొర్ల శ్రీను పల్లపు రాజు సామ శ్రీనివాస రెడ్డి కల్లెం నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు విలువను అక్షరాల్లో చాటిన యశ్వంత్ రాజ్



ప్రజాపక్షం/గూడూరు;ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను తన అక్షరాలతో చాటుతూ గూడూరు జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి కే యశ్వంత్ రాజ్ నియోజకవర్గ స్థాయి వ్యాస రచన పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి ప్రతిభ చాటాడు మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో మొదటి స్థానాన్ని దక్కించుకోవడంతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థి యశ్వంత్ రాజ్ తన ప్రతిభతో పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు.విద్యతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరమని ఓటు హక్కు వంటి ప్రజాస్వామ్య విలువలపై నిర్వహించిన పోటీలో ప్రథమ బహుమతి సాధించడం సంతోషకరమని పేర్కొన్నారు.విద్యార్థిని పోటీకి సిద్ధం చేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తగిన మార్గదర్శకత్వం అందించిన ఆంగ్ల ఉపాధ్యాయులు గుర్రాల వెంకటేశ్వర్లును ఆయన అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఎస్ సత్యనారాయణ గైడ్ టీచర్ గుర్రాల వెంక టేశ్వర్లు ఉపాధ్యాయ బృందం యశ్వంత్ రాజ్ ను ఘనంగా సత్కరించి అభినందించారు. విద్యార్థుల కూడా అతడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు స్థిరమైన ఉపాధి కల్పించాలి

అధికారులకు కమిషనర్ దివ్య దేవరాజన్ ఆదేశం



ప్రజాపక్షం/ములుగు: నిరుపేద కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు జిల్లా అధికారులతో జీవనోపాధుల కార్యక్రమంపై సమీక్షించారు. ములుగు కలెక్టరేట్ నుండి కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటిడిఎ పిఒ లెనిన్ వత్సల్ టొప్పో పాల్గొన్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు జాబ్‌కార్డులు, ఉపాధి పనులు కల్పించాలని, లబ్ధిదారులు ఆదాయ పెంపు, ఆర్థిక అక్షరాస్యత, పొదుపుపై దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. జిల్లాలో మిర్చి, ఇప్పపువ్వు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. నవంబర్ 19న మహిళలకు చీరల పంపిణీకి ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని పది మండలాల్లో జాబ్‌కార్డు మేళాలు నిర్వహించి అర్హులకు కొత్త కార్డులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. మేదారం జాతరను దృష్టిలో ఉంచుకొని మహిళలకు స్మారక వస్తువుల తయారీలో శిక్షణ ఇస్తున్నట్లు ఐటిడిఎ పిఒ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, డిఆర్‌డిఒ రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యం



ప్రజాపక్షం/భూపాలపల్లి: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిఎంఎస్ కార్యాలయంలో శుక్రవారం విద్యార్థి సంఘం (ఎంఎస్ఎఫ్) భూపాలపల్లి మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ కో ఇన్ చార్జి దోర్నాల రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి సుమన్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యాంబాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఏక్ శంకర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా కో ఇన్ చార్జి, రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ హాజరై మాట్లాడారు. సమాజంలో అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యతో పాటు సామాజిక చైతన్యం, సమానత్వ భావాలను పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం ఎంఎస్ఎఫ్ భూపాలపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నెరుపటి ఆదర్శ్ మాదిగ, అధికార ప్రతినిధిగా మామిడి రంజిత్ మాదిగ, ఉపాధ్యక్షుడుగా కాసిపేట జోసెఫ్ మాదిగ,ఉపాధ్యక్షుడు2గా మడికొండ సూర్యవర్మ, ప్రధాన కార్యదర్శిగా మెరుపటి అజయ్ మాదిగ, సహాయ కార్యదర్శిగా దాసరపు కిరణ్, కోశాధికారిగా చిర్ర కార్తీక్ మాదిగ, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకుడు సోముల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు అంతడుపుల సురేష్ మాదిగ, మిరపటి అశోక్ మాదిగ, మామిడి రవి మాదిగ, ములుగురి రవీందర్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ఓనపాకల కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల కవిశ్వర్ మాదిగ, బట్టు విజయ మాదిగ, కళ్లపెల్లి తిరుపతి మాదిగ, భూపాలపల్లి మండల విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం అభినందనీయం

ప్రజాపక్షం/పాలకుర్తి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులకు షిరిడి సాయి సేవా ట్రస్ట్ వరంగల్ బ్రహ్మదేవర లలిత ఆధ్వర్యంలో సంస్థ 13వ వార్షికోత్సవం సందర్భంగా 60వేల విలువగల ఊయల, జారుడుబల్ల రెయిన్బో లాడర్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాలలు బలోపేతం కోసం విద్యార్థులకు అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. హెచ్ ఎం శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం శోభారాణి, ఎఎపిసి చైర్మన్ శ్రీలత, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అఖండ జ్యోతి, గిరి ప్రదక్షిణ, లక్ష దీపోత్సవం

ప్రజాపక్షం/జనగామ: జనగామ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 24 న కార్తీక పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదర్శన, అఖండ జ్యోతి దర్శనం, లక్ష దీపోత్సవం తదితర అధ్యాత్మిక కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్లను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా విడుదల చేశారు. ఈ నెల 24న నిర్వహించే అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానిక్న శ్రీశ్రీశ్రీ స్వామి దుర్గానందపురి మహారాజ్ చేతుల మీదుగా చేపట్టనున్నారు. కలెక్టర్ చాంబర్‌లో వాల్ పోస్టర్లు ఆవిష్కరించగా కార్యక్రమంలో దేవాలయ ఇఒలక్ష్మి ప్రసన్న, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



ప్రజాపక్షం/రేగొండ: మహిళలు అన్ని రంగాల్లో ముందుండి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం బిసిఐ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ అన్నారు. రే గొండ మండల కేంద్రంలో సంఘం పియు మేనేజర్ నరిశెట్టి సాహితి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు వ్యవసాయంతో పాటు కుటుంబ పోషణలో కీలకపాత్ర పోషిస్తున్నారని, ఆ ర్థికంగా ఎదిగి కుటుంబ నిర్ణయాల్లో పురుషులతో సమానంగా భాగస్వాములు కావాలని సూచించారు. మహిళల జీవనోపాధులు మెరుగుపరిచేందుకు టైలరింగ్, బ్యూటీషియన్, జ్యూట్ బ్యాగుల తయారీ లో శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఎంఐఎస్ అధికారి అక్కల రమేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు, పంచాయతీ కార్యదర్శి, వివిధ గ్రామాల మహిళలు, ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాపక్షం/తాడ్వాయి: మండలంలోని లింగాల గ్రామపంచాయతీలో సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అర్హులైన 180 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొగిలిపల్లి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షమ పథకాలు అందించాలనే సంకల్పంతో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గ్రామ రెవిన్యూ అధికారీ మురళిఇ పీసా మొబైలిజర్ ఊకె రవీందర్, మొగిలిపెల్లి పాపారావు ,మంకిడి నవీన్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లోని సామాగ్రి దగ్ధం

ప్రజాపక్షం/తొర్రూరు : పట్టణ కేంద్రంలోని సాయినగర్ వీధి నెంబర్6లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో అగ్ని ప్రమాదం శుక్రవారం చోటు చేసుకుంది. తూర్పాటి నాగరాజు ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఫ్రిజ్, వాటర్ ప్యూరిఫైర్ మిషన్‌తో పాటు ఇతర గృహోపకరణాలు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న తొర్రూరు ఎస్ఐ మహేందర్‌రెడ్డి, అదనపు ఎస్ఐ ఖాదర్ పాషా పోలీసు సిబ్బందితో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సహకారంతో మంటలను ఆర్పేందుకు చర్యలు చేపట్టారు. పోలీసుల చొరవతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

ఈనెల 14 ఐఎల్ పిఎ 6వ రాష్ట్ర సదస్సు

ఐఎల్ పిఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిల్ల రాజేంద్ర ప్రసాద్

ప్రజాపక్షం/వరంగల్ లీగల్ : హనుమకొండ జిల్లా కేంద్రం డి కన్వెన్షన్ లో ఈనెల 14 న జరుగు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ 6వ రాష్ట్ర సదస్సుకు రాష్ట్రంలోని న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఐఎల్ పిఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సదస్సు కన్వీనర్ చిల్ల రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. వరంగల్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు, ఐఎల్ పిఎ నాయకులతో కలిసి గోడ పత్రికలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. అంబేద్కర్ పిలుపునిచ్చిన పే బ్యాక్ టు సొసైటీ లక్ష్యంగా నల్ల కోట్లతో నీలి విప్లవం నినాదంతో ఐఎల్ పిఎ పనిచేస్తుందని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో నిరంతరం బహుజన అణగారిన పేద న్యాయవాదుల వృత్తి నైపుణ్యం కోసం కృషి చేస్తూనే బహుజన సమాజ చైతన్యం కోసం పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎల్ పిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సదస్సు కో కన్వీనర్ తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ సాంస్కృతిక విప్లవం విజయవంతం కాకుండా బహుజన సమాజ విముక్తి జరగదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎల్పిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ బి.సి మోర్చా జాతీయ అధ్యక్షుడు చౌదరి వికాస్ పటేల్ అధ్యక్షతన జరుగు రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా విశ్రాంత హై కోర్టు జడ్జి, తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ కమీషన్ కమీషనర్ జస్టిస్ ఈద తిరుమలదేవి హాజరవుతున్నారని, గౌరవ అతిథులుగా వరంగల్, హనుమకొండ జిల్లా జడ్జిలు వి.బి. నిర్మలా గీతాంబ, ఎం.ఆర్. సునీత లు, పంచాయతీ రాజ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క, వరంగల్ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎల్ పి ఎ రాష్ట్ర కమిటి సలహాదారు బండి మొగిలి, సభ్యులు ఎగ్గడి సుందర్ రామ్, జన్ను పద్మ, విలాసాగరం సురేందర్ గౌడ్, గురిమిల్ల రాజు, పులిగిల్ల భిక్షపతి, చింత సాంబశివరావు, ఐఎల్ పిఎ ఐ ఎల్ పి ఎ జిల్లా నాయకులు జన్ను ప్రభాకర్, కలకోటి మహేందర్ తదితరులు హాజరయ్యారు.

ఎస్ఐకి సన్మానం

ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట పట్టణం లోని పోలీస్ స్టేషన్‌లోస్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల సూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ నిహోరికను స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, నాగేల్లి సారంగం గౌడ్, కాసుల వెంకటాచారి, కొమురయ్యలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నిహోరిక మాట్లాడుతూ ఎల్లవేళలా మహిళల, ఆడపిల్లల రక్షణకు, శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ పాల కేంద్రం చైర్మన్ అనారోగ్యంతో మృతి

ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండల కేంద్రానికి చెందిన మాజీ పాలకేంద్రం చైర్మన్ మహేశ్వరం మచ్చేందర్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. బిఆర్ఎస్ నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు, పిఏసిఎస్ చైర్మన్ మల్ల శ్రీశైలం, మండల కన్వీనర్ చౌదరపల్లి శేఖర్, మాజీ మండల అధ్యక్షుడు ఏదునూరి వీరన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు కేమిడి యాదగిరి, గ్రామస్తులుపాల్గొన్నారు.

రేపటి నుంచి 18 వరకు ఎఐకెఎస్ 36వ మహాసభలు



ప్రజాపక్షం/బచ్చన్నపేట: రేపటి నుంచి 18 వరకు నల్గొండలో నిర్వహించనున్న అఖిల భారత రైతు సంఘం (ఎఐకెఎస్) 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుబెల్లం కొండ వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం బచ్చన్నపేట, పడమటి కేశవాపురంలో మహాసభల గోడపత్రాలను ఆవిష్కరించారు. నవంబర్ 15న జరిగే రైతు బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిచాలని కోరారు. మహాసభలలో రైతుల సమస్యలు, కనీస మద్దతు ధర, రుణమాఫీ, తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎల్ల య్య, మనోహర్, రమేష్, నరసింహులు, కనకయ్య, కిష్టయ్య, నరసింహులు, కనకయ్య, పెంటయ్య, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓరుగల్లు చిల్డ్రన్స్ అవార్డు పోస్టర్‌ను ఆవిష్కరణ



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ పట్టణం బాలసముద్రంలోని ఎన్టీఆర్ ప్రాంగణంలో జే.బి కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ నిర్వహిస్తున్న సకల కళల సంబరాల జాతరలో భాగంగా చాచా నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం పురస్కరించుకుని పబ్లిక్ గార్డెన్ లోని పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఈనెల 15వ తేదీన జరగనున్న ఓరుగల్లు చిల్డ్రన్స్ అవార్డు 2026 పోస్టర్ ను ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు, కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటి బాలలే రేపటి కళాకారులని చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను, కళా నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. గత 23 సంవత్సరాలుగా నిరంతరాయంగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తూ చిన్నారులను ప్రోత్సహిస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివ కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ నెల 15వ తేదీన జరగనున్న ఈ వేడుకల్లో బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలి అని పిలుపునిచ్చారు.ఈ అవార్డ్స్ కార్యక్రమం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బాలబాలికలు, గురువులు మరియు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో జడల శివ, హరిత, ఎం. చంద్రమౌళి, హిందీ శ్యామ్, పి. భుజంగరావు, పిట్టల జ్యోత్స్న, రాయబారపు ప్రసాద్, ఎం. చందన, సంపత్ రావు, సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

ఎంపిడిఓ అద్వైత



ప్రజాపక్షం/ఖానాపురం: మండలంలోని అశోక్‌నగర్, రంగాపూర్, ధర్మారావుపేట గ్రామాల్లో మహిళా సమాఖ్య(వివో) భవనాల వద్ద కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాల కోసం ఎంపిడిఓ వి అద్వైత స్థలాలను పరిశీలించి మార్కింగ్ చేశారు. ధర్మారావుపేట హైస్కూల్ సమీపంలో నిర్మిస్తున్న శానిటరీ కాంప్లెక్స్ పనులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వివో భవనాలు, శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ సామాగ్రి బిల్లుల చెల్లింపులు 15 రోజుల్లో జరిగే అవకాశం ఉన్నందున గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న వివిజి రామ్‌జీ, జలసిరి పనులను వేగవంతం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం మనుబోతులగడ్డ ఉన్నత పాఠశాలల నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళా విద్య కోసం పోరాడి 17 ఏళ్ల వయసులోనే నోబెల్ శాంతి బహుమతి అందుకున్న మలాలా యూసఫ్ జాయ్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలత, ఉప సర్పంచ్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, కార్యదర్శి ప్రమీల, పాల్గొన్నారు.

మల్లన్న కారును ఢీకొన్న లారీ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి



ప్రజాపక్షం/నర్సంపేట : తీన్మార్ మల్లన్న చేపట్టిన బిసి చైతన్య యాత్రలో భాగంగా శుక్రవారం మోత్కూరు సమీపంలో పాదయాత్రకు ముందు వెళుతున్న మల్లన్న కారును ఢీకొన్న లారీ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే సమగ్రమైన విచారణ చేపట్టి వాస్తవాలను తెలంగాణ సమాజం ముందు ఉంచాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగానే దాడి జరిగినట్టుగా సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న క్రమంలో లారీ నెంబర్ టిజి 30 టి7596 ప్రకారం దాని యజమాని చిరునామా డ్రైవర్ వివరాలతో సహా ఆ ఘటన యాదృచ్ఛికమా లేక ఏదైనా కుట్రకోణం ఉందా అనే విషయాలను ప్రభుత్వం తక్షణమే వాస్తవాలను వెల్లడించాలన్నారు. ప్రత్యక్ష సాక్షులు చెప్పుతున్న వార్తల కథనాల ఆధారంగా ఈ ఘటన ఉద్దేశపూర్వకంగా జరిగిందనే అనుమానం కలుగుతుందన్నారు. అదే నిజమైతే బిసి సమాజం ఏకమై అంతే వేగంగా జవాబు చెప్పక తప్పదన్నారు.

చేనేత ఆత్మబంధువు ఆడెపు ఉపేందర్‌కు నివాళులు

ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ మండల కాంగ్రెస్ ప్రథమ అధ్యక్షుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ఆడెపు ఉపేందర్ అనారోగ్యంతో గురువారం సాయంత్రం మరణించారు. కమలాపూర్ వ్యవసాయ మాజీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొప్ప శివ శంకర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఆడెపు విజయ వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

మురుగు నీటి సమస్యపై అధికారుల నిర్లక్ష్యం!

ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మండల కేంద్రంలోని నందమూరి నగర్, దళిత కాలనీలో త్రాగునీటి సమస్య గ్రామ పంచాయతీ సిబ్బంది పనితీరు నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. దుర్గంధ భరిత నీరు వస్తోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో పది రోజుల క్రితం మరమ్మతుల పేరుతో తవ్వకాలు చేపట్టిన సిబ్బంది ఆ తర్వాత పనులను పట్టించుకోకుండా వదిలేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమస్య పరిష్కారం కాకపోగా ప్రస్తుతం పురుగులతో కూడిన దుర్వాసన నీరు సరఫరా అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ ప్రజల సమస్యలపై ఇంత విపక్ష ఎందుకని, బాధ్యత గల, సిబ్బంది ఇంకా ఎన్నాళ్లు నిర్లక్ష్యం చేస్తారని ఎఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు ప్రశ్నించారు. సమస్యను పరిష్కరించి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

వ్యాసరచన పోటీలలో వాణి హై స్కూల్ విద్యార్థినికి ప్రథమ స్థానం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: చదువుతోపాటు విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని వాణి హైస్కూల్ ప్రిన్సిపల్ భాస్కరుని సుమలత అన్నారు. ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించే లక్ష్యంతో జనగామ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వ్యాసరచన పోటీలలో వాణి హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని గుంటుపల్లి రుతిక ప్రథమస్థానం సాధించింది. దీంతో ఆమె జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా రుతికను ప్రిన్సిపల్ సన్మానించి అభినందించారు.

కట్కూర్‌లో ఫార్మ్ పాండ్ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: రైతులకు నీటి భద్రత కల్పించడంతో పాటు వర్షపు నీటిని సంరక్షించే లక్ష్యంతో కట్కూర్ గ్రామంలో ఫార్మ్ పాండ్ నిర్మాణ పనులను ఎంపిఒ కృష్ణకుమారి ప్రారంభించారు. రైతు గడిపే నడిపి సిద్ధిరాజయ్య వ్యవసాయ భూమిలో సర్పంచ్ బల్ల రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో పనులకు శ్రీకారం చుట్టారు. ఫార్మ్ పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని పంటలకు అవసరమైనపుడు వినియోగించుకోవచ్చని ఎంపీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు భాస్కర్, గోపాల్, ప్రమోద్,సతీష్‌తోపాటుఉపాధి హామీ పథకం కూలీలు పాల్గొన్నారు.

ఈరవెన్ను గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని ఈరవెన్ను గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బిర్రు వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. గ్రామంలోని పద్మశాలి కులస్థులందరు సమావేశం ఏర్పాటుచేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ నూతన అధ్యక్షునిగా బిర్రు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షునిగా శ్రీనివాస్, కార్యదర్శిగా భాస్కర్, కోశాధికారిగా రమేష్, సభ్యులుగా సోమేశ్వర్, చంద్రమౌళి, సత్యనారాయణ, సోమన్న, వెంకటాద్రి, కృష్ణమూర్తి, గణేష్, ఎల్లయ్య, శ్రీనివస్, చిరంజీవి, వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో పద్మశాలి కులసంఘం సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

జక్కుల మౌనిక



ప్రజాపక్షం/వేలేరు: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతతోపాటు పరిశుభ్రతను పాటించాలని సర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ యాదవ్ మధ్యాహ్న భోజన కార్మికులను హెచ్చరించారు.శుక్రవారం వేలేరు మండలంలోని మల్లికదుర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మ ధ్యాహ్న భోజనం పథకాన్ని ఆకస్మిక తనిఖీలో భాగంగా వంట గదిని పరిశీలన చేసి అపరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తం చేశారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భోజన సదుపాయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మధ్యాహ్న భోజనం కార్మికులను హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కత్తి దయాకర్,వార్డు సభ్యులు,పంచాయితీకార్యదర్శి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీలకు పేరాల అంజన ఎంపిక



ప్రజాపక్షం/ఖానాపురం: మండల కేంద్రానికి చెందిన పేరాల అంజన జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. ఆసిఫాబాద్ జిల్లాలో శుక్రవారం 70వ ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్..17 కరాటే పోటీల్లో 40 కేజీల విభాగంలో అంజన బంగారు పతకం సాధించింది. కరాటే మాస్టర్ రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన అంజన విజయంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అండర్..17 దశలో కరాటే వంటి క్రీడల్లో శిక్షణ పొందడం ఆత్మ రక్షణతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీనివాస్‌తో పాటు పలువురు అతిథులు పాల్గొని అంజనను అభినందించారు.

డిప్యూటీ ఎడ్యుకేషనల్ పరీక్షకు ఆభరణాల ఆంక్షలు

మహిళా అభ్యర్థులకు తప్పని ఇబ్బందులు



ప్రజాపక్షం/హనుమకొండ: హన్మకొండ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సమీపంలోని అయాన్ డిజిటల్ జోన్ ఆన్‌లైన్ పరీక్షా కేంద్రంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ పరీక్షకు హాజరవుతున్న మహిళా అభ్యర్థులకు నిర్వాహకుల ఆంక్షలు ఇబ్బందిక రంగా మారాయి. పరీక్షా హాల్‌లోకి అనుమతించే ముందు మహిళలు మెడలో ధరించిన చైన్‌లు, చెవులకు ఉన్న కమ్మలు, చేతులకు ఉన్న పట్టీలు తదితర ఆభరణాలను తొలగించి రావాలని నిర్వాహకులు కఠిన నిబంధనలు విధిస్తున్నట్లు అభ్యర్థులు వాపోతున్నారు.కుటుంబ సభ్యులు లేదా సహాయకులతో కలిసి వచ్చిన మహిళలు తమ ఆభరణాలను వారి వద్ద భద్రపరుస్తున్నప్పటికీ, ఒంటరిగా పరీక్షకు వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ సభ్యులు లేదా సహాయకులతో కలిసి వచ్చిన మహిళలు తమ ఆభరణాలను వారి వద్ద భద్రపరుస్తున్నప్పటికీ, ఒంటరిగా పరీక్షకు వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విలువైన బంగారు ఆభరణాలను ఎక్కడ భద్రపరచుకోవాలో తెలియక మహిళా అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా, భద్రతా నిబంధనలను పాటిస్తూనే మహిళల ఆభరణాల భద్రతకు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి, పరీక్షా కేంద్రాల్లో మహిళా అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పరీక్షార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కటాక్షపూర్ చెరువు సర్వే



ప్రజాపక్షం/ఆత్మకూరు: మండలంలోని కటాక్షపూర్ చెరువు శిఖం భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని హౌజుబుజుర్గ గ్రామ జెఏసి నేతల ఆధ్వర్యంలో ఈనెల 3న సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై అధికారులు స్పందించి శుక్రవారం కటాక్షపూర్ చెరువు వద్దకు వచ్చి శిఖం భూమిని సర్వే టీం ద్వారా సర్వే చేసినట్లు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సర్వేయర్ రాజనర్సింహా తెలిపారు.చెరువు శిఖంలో తన భూమి ఉందని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన ముక్క సుధాకర్ సర్వే వద్దకు రాలేదు, సర్వే స్థలాన్ని చూపలేదు. ఆయనను పిలిపించి మరోసారి పూర్తి సర్వే నిర్వహించి వివాదంగా ఉన్న చెరువు శిఖం భూమికి హద్దులు నిర్ణయిస్తామని డీఐ తెలిపారు. ఈ సందర్భంగా హౌజుబుజుర్గ గ్రామ సర్పంచ్ ఎస్.డి మౌలా ఘాటుగా స్పందిస్తూ.. కటాక్షపూర్ చెరువు మా గ్రామ ప్రజల జీవనాధారం. చెరువు శిఖం భూమి అంటే గ్రామ ప్రజల ఆస్తి. దానిని ఎవరైనా కబ్జా చేస్తే సహించేది లేదు. ఎన్నో ఏళ్లుగా చెరువు నీటితోనే మా పంటలు, పశువులు బతుకుతున్నాయి. శిఖం భూమిన్ని ఆక్రమిస్తే చెరువే లేకుండా పోతుంది అని మండిపడ్డారు.చెరువు శిఖం భూమి కబ్జా చేసినట్లు తెలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే గ్రామ ప్రజలందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మార్క సుమలత రజనీకర్, ఉప సర్పంచ్ లక్ష్మీ రాంబాబు, మాజీ సర్పంచ్ షేక్ హిమాం, వార్డ్ సభ్యులు కమల్, కరింబి బషీర్, గోరి బీ హుస్సేన్, నేల రవీందర్, రాజు గౌడ్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నాగుల పంచమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

6వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్



ప్రజాపక్షం/హసన్ పర్తి: గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ ప్రజలు నాగుల పంచమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపు కావాలని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు.శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్ పర్తి గ్రామం లో నాగుల పంచమి పర్వదినాన్ని పాపి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొర్రె కిరణ్ కుమార్ తో పాటు డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో ఎంతో విశిష్టమైన నాగుల పంచమి పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో, సంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.నాగదేవతను ఆరాధించడం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఈ పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ డివిజన్ ప్రజలకు నాగుల పంచమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రోబోటిక్ సర్జరీ, ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐతో మెరుగైన వైద్య సేవలు

బ్రెయిన్ ట్యూమర్ చికిత్సలో సరికొత్త విప్లవం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్: బ్రెయిన్ ట్యూమర్ చికిత్సలో ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానం సరికొత్త మార్పులకు శ్రీకారం చుడుతోందని యశోద న్యూరో సర్జరీ వైద్యులు తెలిపారు. రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీ, ఇంట్రాఆపరేటివ్ ఎంఆర్ఐ, ఎండోస్కోపిక్ సర్జరీ వంటి అత్యాధునిక విధానాలతో క్లిష్టమైన మెదడు కణితులకు కూడా మెరుగైన చికిత్స అందించే అవకాశం ఏర్పడిందని వివరించారు.రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీ ద్వారా ఆపరేషన్‌కు ముందే ట్యూమర్ ఉన్న ప్రాంతం, దాని లోతు, చుట్టుపక్కల కీలకమైన నరాలు, మెదడు భాగాల స్థానాలను కచ్చితంగా గుర్తించి ప్రణాళిక రూపొందించవచ్చని తెలిపారు. శస్త్రచికిత్స సమయంలో కూడా రోబోటిక్ సాంకేతికత వైద్యులకు మార్గనిర్దేశం చేస్తూ కీలకమైన ప్రాంతాలకు ఎంత దూరంలో ఉన్నామో తెలియజేస్తుందని పేర్కొన్నారు.దీంతో చిన్నపాటి క్రానియోటమీ (మినీ క్రానియోటమీ), కీహోల్ సర్జరీలు చేయడం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ఎండోస్కోపిక్ స్కల్ బేస్ సర్జరీలో ముక్కు ద్వారా ఎండోస్కోప్‌ను ప్రవేశపెట్టి స్కల్ బేస్ ప్రాంతంలోని కణితులను తొలగించవచ్చని వివరించారు. ఈ విధానంలో సరైన మార్గాన్ని ఎంచుకోవడం, ఎముకను ఎక్కడ డ్రిల్ చేయాలి, మెదడులోకి ఎంతవరకు వెళ్లాలి వంటి అంశాల్లో రోబోటిక్ సాంకేతికత సహాయపడుతుందని చెప్పారుఇంట్రాఆపరేటివ్ ఎంఆర్ఐతో మరింత కచ్చితత్వం శస్త్రచికిత్స జరుగుతున్న సమయంలోనే ఎంఆర్ఐ స్కాన్ నిర్వహించే ఇంట్రాఆపరేటివ్ ఎంఆర్ఐ సదుపాయం మరో కీలకమైన ఆధునిక సాంకేతికత అని వైద్యులు వివరించారు. దీని కోసం ఆపరేషన్ థియేటర్‌లో ఉపయోగించే పరికరాలు, సర్జరీ □ర్జరీ సహా అన్నీ ఎంఆర్ఐకు అనుకూలంగా ఉండేలా ప్రత్యేకంగా రూపొందిస్తారని తెలిపారు.గతంలో బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్ పూర్తయిన తర్వాత మరుసటి రోజు ఎంఆర్ఐ చేయించాల్సి వచ్చేదని, అప్పటికి కొంత ట్యూమర్ మిగిలి ఉన్నట్లు గుర్తిస్తే మరోసారి శస్త్రచికిత్స అవసరమయ్యే పరిస్థితులు ఉండేవని వివరించారు. అయితే ఇంట్రాఆపరేటివ్ ఎంఆర్ఐ ద్వారా ఆపరేషన్ జరుగుతున్నప్పుడే ట్యూమర్ ఎంతవరకు తొలగించబడిందో తెలుసుకోవచ్చని చెప్పారు.అవసరమైతే అదే శస్త్రచికిత్స సమయంలో మిగిలిన ట్యూమర్‌ను గుర్తించి, మెదడులోని స్పీచ్ ఏరియా, కాళ్లు, చేతుల కదలికలకు సంబంధించిన కీలక ప్రాంతాలకు హాని కలగకుండా మరింత కచ్చితత్వంతో తొలగించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.క్యాన్సర్ చికిత్సలో సాధ్యమైనంత వరకు ట్యూమర్‌ను తొలగించి, అనంతరం కీమోథెరపీ, రేడియేషన్ చికిత్స అందించడం ద్వారా రోగుల జీవనకాలం, జీవన ప్రమాణాలు మెరుగుపడే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే.ఎస్ కిరణ్,న్యూరో సర్జన్ స్వరాజ్ కుమార్ మేనేజర్ పాల్గొన్నారు.



భీమదేవరపల్లి గ్రామంలో అగ్నిప్రమాదం

300 గడ్డి కట్టలు దగ్ధం

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: భీమదేవరపల్లి గ్రామంలో అగ్నిప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన బండి రాజయ్యకు చెందిన సుమారు 300 గడ్డి కట్టలు ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని పూర్తిగా కాలిపోయాయి.మంటలు చెలరేగడంతో గడ్డి వాము పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనతో రైతు బండి రాజయ్యకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చర్చి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు



ప్రజాపక్షం/వేలేరు: వేలేరు మండలకేంద్రంలోని చర్చి రోడ్డుకు సూతన సిసి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి ఐటిడిఏ ద్వారా నిధులు మంజూరు చేశారని వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి శుక్రవారం తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేలేరు మండలకేంద్రంలోని చర్చి రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఏ కడియం శ్రీహరి ఐటిడిఏ నుండి నిధులు మంజూరు చేశారని ఐటిడిఏ అధికారి వినీల్ భరద్వాజ్‌తో కలిసి ఈప్రాంతంలోని రోడ్డును పరిశీలించడం జరిగిందని ఈప్రాంతం గుండా అనునిత్యం ప్రజలు సంచరిస్తూ ఇబ్బందులకు గురౌతున్నారనే ఉద్దేశంతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతోందని తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన ఉషాదయాకర్ రావు



ప్రజాపక్షం/రాయపర్తి: మండల కేంద్రానికి చెందిన పాక్స్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండెల బాలురాజు మనుమరాలు బండేల సిరిచందన సాయిమారుతీల వివాహ వేడుకలో శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు, ఎస్ ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జీనుగు అనిమిరెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ ఆరే నర్సయ్య, మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, పెండ్లి మల్లారెడ్డి, నంకినేని ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ మండలంలో 812 మందికి కొత్త పింఛన్లు!

ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీ పరిధిలో 812 మంది కొత్త పింఛన్లకు ఎంపికైనట్లు జాబితా వెల్లడిస్తోంది. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు తదితర కేటగిరీల్లో లబ్దిదారులను గుర్తించి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసినట్లు అధికారిక జాబితాలో పేర్కొన్నారు. గ్రామాల వారీగా పరిశీలిస్తే నెక్కొండలో అత్యధికంగా 104 మంది, దీక్షకుంటలో 59, రెడ్లవాడలో 55, నాగారంలో 49, అలంకానిపేట, అప్పలరావుపేట, సూరిపల్లిలో 43 మంది ,పెద్దకొరుపోలు 39, తోపనపల్లిలో 34, వెంకటాపూర్‌లో 34, గొల్లపల్లిలో 23, పనికరలో 20 మంది ఉన్నారు. అదేవిధంగా బంజారాపల్లి, గుండ్రపల్లిలో 13, బొల్లికొండ, చేరువుముందరి తండాలో 7, హరిచంద్ తండాలో 2, సీతారాంపురంలో ఒక్కరు చొప్పున లబ్దిదారులుగా ఉన్నారు. మొత్తం 812 మందికి పింఛన్లు మంజూరైన నేపథ్యంలో లబ్దిదారుల అర్హతలను మరోసారి పరిశీలించి, అనర్హులు ఉంటే గుర్తించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఉద్యమకారుడికి పట్టం కట్టండి.. సామాజిక న్యాయానికి బాటలు వేయండి



ప్రజాపక్షం/భూపాలపల్లి: పట్టభద్రుల సమస్యల పరిష్కారం, నిరుద్యోగ యువతకు న్యాయం, బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యంగా తాను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచానని తెలంగాణ రక్షణ సేన అభ్యర్థి నల్లమాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కోట్ల రూపాయల ధనబలంతో వస్తున్న రాజకీయ నాయకులను కాకుండా, తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన సామాన్య కుటుంబానికి చెందిన ఉద్యమకారుడైన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించిన తాను తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నానని, ఉద్యమ సమయంలో అరెస్టయి వరంగల్ కేంద్ర కారాగారంలో నిర్బంధానికి గురైనా తెలంగాణ ఆకాంక్ష కోసం పోరాటం కొనసాగించానని గుర్తుచేశారు.యువత, మహిళలు, ఉద్యమకారులు రాజకీయాల్లోకి రావడానికి అవకాశాలు కల్పించాలన్నారు. ఉచిత విద్య, వైద్యం, రైతులకు న్యాయం, ఉద్యమకారులకు ప్రత్యేక ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. సింగరేణి కార్మికుల హక్కులు, వేతనాలు, ఆరోగ్య ప్రయోజనాల పరిరక్షణకు పోరాడుతానని, పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను మండలిలో నిరంతరం ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. తన గెలుపు కేవలం వ్యక్తిగత విజయం కాదని, బడుగు బలహీన వర్గాలు, యువత, ఉద్యమకారులకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించే మార్పునకు నాంది అవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రక్షణ సేన నాయకురాలు కవిత నేతృత్వంలో సామాజిక న్యాయ తెలంగాణ సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్న ఇస్మాయిల్, వరంగల్ మూడు జిల్లాల ఎన్నికల బాధ్యతలు చేపట్టిన రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు నరేష్ నేత, రాష్ట్ర అధికార ప్రతినిధులు సాధన్, సిద్ధి, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాటారం మండల టిపిజిఎస్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/కాటారం: తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం కాటారం మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అయ్యప్ప టెంపుల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అధ్యక్షనిగా తైనేని సతీష్, ప్రధాన కార్యదర్శిగా గాదె రామకృష్ణతో పాటు ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా కోలకాని సదయ్య, సహాయ కార్యదర్శి గుంటి సురేష్, సోషల్ మీడియా ఇంచార్జి బీసుల రమేష్,కార్యవర్గ సభ్యులుగా దయ్యం వినద్, మేకల పోచయ్య, జంబుల బాబు, పెద్ది లక్ష్మయ్య, గుంటి శ్రీనివాస్, బద్ది సాంబయ్య,గావిడి సమ్మయ్యలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పోలం రాజెందర్ మాట్లాడుతూ ఈ నెల 21,22 తేదీల్లో కాటారం డివిజన్ కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రెండో మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు,పెద్ద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పివి వ్యాక్సిన్‌తో గర్భశాయక్యాన్సర్ నివారణ

ప్రజాపక్షం/ కన్నాయిగూడెం: గర్భాశయ ముఖాద్వార క్యాన్సర్ నివారణలో హ్యూమన్ పాపిలోమా పైరస్ నివారణ వ్యాక్సిన్ ఎంత ప్రాముఖ్యత కలిగి ఉందని వైద్య సిబ్బంది తెలిపారు, ములుగు జిల్లా కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముప్పనపల్లి కస్తూర్భా పాఠశాలలో శుక్రవారం డాక్టర్ క్రాంతి కుమార్, ఆదేశాల మేరకు హెచ్ పివి వ్యక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు, పిహెచ్ సి, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 14, సంవత్సరాలు నిండిన అర్హులైన 20 మంది విద్యార్థిని బాలికలకు టీకాలు అందించారు, ఈ కార్యక్రంలో కేజీబివి కళాశాల ప్రిన్సిపల్ అశ్విని, కేజీబివి పాఠశాల సిబ్బంది ,హెల్త్ ఏడ్యూకెటర్ సుజాత, హెల్త్ సూపర్వైజర్ రమణ కుమారి, గ్రామ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

కోటగుళ్లలో వైభవంగా నాగుల చవితి వేడుకలు



ప్రజాపక్షం/గణపురం: ప్రసిద్ధ చారిత్రక కట్టడం, కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో నాగుల చవితి పర్వదిన వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ భవానీ సహిత గణపేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నాగదేవతకు పాలు పోసి దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సర్పంచ్ దంపతులకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. నాగుల చవితి సందర్భంగా ఆలయానికి పరిసర గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, చిన్నారులు, కుటుంబ సభ్యులు నాగేంద్ర స్వామి పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాలు పోసి దీపాలు వెలిగించారు. నాగదేవతను పూజిస్తే కుటుంబానికి సుఖశాంతులు, సౌభాగ్యం కలుగుతాయని విశ్వాసంతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు అరికట్టాలి

అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దారుకు వినతి



ప్రజాపక్షం/గణపురం: గణపురం మండల శివారు ప్రాంతాల్లోని పట్టా, లవణి, పట్టా సీలింగ్ ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గణపురం మండల తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన కొంత మంది మట్టి వ్యాపారులు గణపురం మండల పరిధిలోని ప్రభుత్వ భూముల్లో జేసిబిలతో విచ్చలవిడిగా తవ్వకాలు జరుపుతూ, లారీలు, ట్రాక్టర్ల ద్వారా అర్ధరాత్రి వేళల్లో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. మైనింగ్, భూగర్భ గనులు, రెవెన్యూ, రవాణా శాఖలకు చెందిన సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అనుమతులు పొందకుండానే మట్టి తరలిస్తూ వేలాది రూపాయలు అక్రమంగా ఆర్జిస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమ తవ్వకాల వలన ప్రభుత్వ భూములు ధ్వంసం కావడమే కాకుండా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వినతిపత్రాన్ని తహసీల్దారు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ దేవేందర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణపురం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి, లట్ట రాజ బాబు, మాజీ జడ్పిటిసి, బిఆర్ఎస్ జయశంకర్ జిల్లా యువజన నాయకులు బుర్ర మనోజ్ గౌడ్, గాజుల చింటూ గౌడ్ జిల్లా యువజన నాయకులు, మామిండ్ల సాంబయ్య యాదవ్, గణపురం మండల పార్టీ కార్యదర్శి, యువజన నాయకులు ఎండీ వాజీద్, రత్నం నవీన్, పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్



ప్రజాపక్షం/గూడూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలనే లక్ష్యంతో తీగలవేణి గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ ధరావత్ రాజు నాయక్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈసందర్భంగా భోజనం రుచి తయారీ విధానం విద్యార్థులకు అందిస్తున్న వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి మధ్యాహ్న భోజనం ఎలా అందిస్తున్నారు.భోజనం నాణ్యత ఎలా ఉందనే విషమాలను తెలుసుకున్నారు.ఈసందర్భంగా విద్యార్థులకు ప్రతిరోజా పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన భోజనం అందించాలని వంట తయారీలో తగిన జాగ్రత్తలు పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి గ్రామపంచాయతీ తరపున సహకారం అందిస్తామని సర్పంచ్ రాజు నాయక్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయశ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వార్డు సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాపక్షం/మహాదేవపూర్: ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిశ్కరించాలని డిటిఎస్ నాయకులు డిమాండ్ చేసారు. శుక్రవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ఆవరణలో డిటిఎస్ మండల శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి సారంగపాణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాలకు రావాల్సిన ఆరు పెండింగ్ డిఏల్లో రెండింటిని మాత్రమే ప్రభుత్వం మంజూరు చేసిందన్ని, అసంతృప్తి వ్యక్తం చేసారు.ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపీఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేసారు.

మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మౌఖిక నివేదికను సమర్పించగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వడ్డ మధు,జిల్లా కార్యదర్శి వీరేశం, మండల ఉపాధ్యక్షుడు గోన సాయి కుమార్, మండల సభ్యుడు జనగామ లక్ష్మణ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి



ప్రజాపక్షం/చిట్యాల: విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీదేవి అన్నారు. విద్యార్థుల్లో ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జరిగిన ,కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని, ఓటు హక్కు విలువను గుర్తించి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. విజేతలను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కర్ణాజీ, యుగంధర్, రమేష్, ఉమ, సురేష్, ఉమాదేవి, రాజు, పాల్గొన్నారు.

స్వేరో ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలిరావాలి

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ప్రజాపక్షం/గోవిందరావుపేట: హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఈ నెల 22న నిర్వహించనున్న స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శుక్రవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో స్వేరో ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లాకావత్ నర్సింహ అధ్యక్షతన స్వేరోస్ ములుగు జిల్లా కో కన్వీనర్ బొట్ల ప్రశాంత్ స్వేరో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సీనియర్ నాయకుడు భుక్య జంపయ్య హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు . ఈ నెల 22న నిర్వహించనున్న స్వేరో ఆత్మీయ సమ్మేళనానికి స్వేరో బంధువులు విద్యావంతులు యువత అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవిందనాయక్ కాకులమర్రి ప్రదీప్ మాజీ సర్పంచ్ భుక్య మోహన్ రాథోడ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్కేపల్లి రమేష్ మునగాల వెంకన్న లాకావత్ చందులాల్ అజ్మీరా సురేష్ సీతారం రాకేష్ కిషోర్ ఎలాంధర్ రాజయ్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/తొర్రూరు : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఏసీడీపీఓ జి.విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో తొర్రూరు 3 అంగన్‌వాడీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక వేడుకల్లో భాగంగా చిన్నారులకు ఏసీడీపీఓ విజయలక్ష్మి చేతుల మీదుగా అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ అశోక్, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, ఆయా, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో శుక్రవారం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి అనుబంధ ఆలయమైన నాగేంద్రస్వామి ఆలయంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. నాగేంద్ర స్వామి వారికి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. పండ్లు, పాలు,చలిమిడి పదార్థాలతో తయారు చేసిన నైవేద్యాలను నాగులమ్మకు సమర్పించి తమ కుటుంబాలకు ఎల్లవేళలా సుఖసంతోషాలు అందించాలని మహిళలు వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేశ్, స్థానిక సర్పంచ్ మోహన్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు గందెసిరి సత్యనారాయణ, జలవంచ సీతారాం, సుంకరి సీతయ్య,ఆలయ అర్చకులు, సిబ్బంది, మహిళా భక్తులు పాల్గొన్నారు.

ఆర్వియం ఆసుపత్రిలో... అరుదైన సంక్లిష్ట శస్త్రచికిత్స విజయవంతం

క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన ఆర్వీఎం వైద్యులు



ప్రజాపక్షం/గజ్వేల్ : సిద్దిపేట జిల్లాలోని చింతమడకకు చెందిన వాతం దేవరాజ్ కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండగా, పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించినప్పటికీ ఫలితం కనిపించలేదు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు లక్ష్మక్కపల్లి ఆర్వియం ఆసుపత్రి వైద్యులను సంప్రదించి రోగి పరిస్థితిని వారి దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో వైద్యులు రోగి దేవరాజ్ కు జరిపిన వైద్య పరీక్షల్లో చిన్న ప్రేగులు, పెద్దప్రేగులు అతుక్కు పోవడంతో పాటు, పొత్తికడుపులో గడ్డ ఉన్నట్లు గుర్తించారు. ఆ గడ్డ క్షయ వ్యాధి, లేదా క్యాన్సర్ కారణంగా ఏర్పడిందా.? అనే కోణంలో బయాప్సీ పరీక్ష నిర్వహించారు. అనంతరం చిన్నప్రేగుకు క్షయవ్యాధి, పెద్దప్రేగుకు క్యాన్సర్ ఉన్నట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ముందుగా క్షయవ్యాధికి అవసరమైన వైద్య చికిత్స అందించిన అనంతరం, రోగి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మల విసర్జన కోసం తాత్కాలికంగా ఇలియోస్టమీ ఏర్పాటు చేశారు. క్యాన్సర్ ప్రభావితమైన పెద్దప్రేగు భాగాన్ని తొలగించడంతో పాటు, అవసరమైన పేగు భాగాలకు చికిత్స చేసి, గతంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక ఇలియోస్టమీని కూడా తొలగించి పేగుల సహజ మార్గాన్ని వైద్యులు పునరుద్ధరించారు. ఐదు గంటల పాటు శ్రమించి సంక్లిష్ట శస్త్రచికిత్స పూర్తి చేయడంతో రోగి దేవరాజ్ సహజ స్థితికి వచ్చారు. కాగా ఈ అరుదైన, సంక్లిష్టమైన శస్త్ర చికిత్సను ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు డాక్టర్ నవ కిషోర్ తో పాటు నిష్ణాతులైన వైద్య బృందం విజయ వంతంగా పూర్తి చేయగా, కీలక పాత్ర పోషించిన అనస్థీషియా నిపుణులు డాక్టర్ వంశీని రోగి కుటుంబ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా ఆర్వియం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చైర్మన్ డాక్టర్ యాకయ్య, డైరెక్టర్ గోపీ కృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ తాళ్ల శ్రీనివాస్, సీఈఓ దేవరకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తేవడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు తమ ఆసుపత్రి కృషి చేస్తుందని వివరించారు.

మృతి చెందిన కల్పన కుటుంబానికి కాంగ్రెస్ నేత ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/గజ్వేల్: వైద్యం వికటించి మృతి చెందిన పసుల కల్పన కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి శుక్రవారం వర్గల్ లో పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ 10 వేల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కల్పన మృతి పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. కుటుంబానికి జరిగిన నష్టం తీరనిదని, ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట వర్గల్ మాజీ ఉప సర్పంచ్ రమేష్ ముదిరాజ్, నాయకులు అయ్యగల్ల నందకుమార్, పిట్ల కృష్ణ, జనార్దన్, అబ్బల్, నితిన్ రెడ్డి, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



ప్రజాపక్షం/మెదక్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ. 26 వేలు వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కేశవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్‌లోని నర్సింగ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, రోగుల సంరక్షణ సిబ్బంది, భద్రతా సిబ్బందికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి కేశవులు, సహాయ కార్యదర్శి ఎర్రదాసు, వనం పుల్లయ్య, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టయోటా నూతన వాహన ఆవిష్కరణ

ప్రజాపక్షం/మెదక్ : టయోటా నూతన వాహన ఆవిష్కరణ కార్యక్రమంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కనుగు రాధిక భూపతి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వాహన ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వాహనాల రాకతో వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ ఆవారి రాజశేఖర్, హరి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు

శుభకార్యాల్లో మాద్రి వృథ్వీరాజ్

ప్రజాపక్షం/పటాన్‌చెరు : పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీ జీహెచ్ఎంసీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో ఫణింద్రరెడ్డి ఆధ్వర్యంలో వెంకట్రావు గురుస్వామి నేతృత్వంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో మాద్రి వృథ్వీరాజ్ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ ఫంక్షన్ హాల్‌లో ఎండిఆర్ యువసేన సభ్యుడు కిరణ్ కుమారుడి మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని చిన్నారని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో బాగస్వామ్యం అవుతూ ప్రజల సంతోషాల్లో పాలు పంచుకుంటూ అందరికి అందబాటులో ఉంటున్న మాద్రి వృథ్వీరాజ్.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి



ప్రజాపక్షం/కొండపాక : బాల్యం నుంచే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, జడ్జి కె.సౌజన్య అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పోక్సో, జువైనల్ చట్టాలు, సైబర్ నేరాలు, ఇంటర్నెట్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అన్యాయం జరిగినప్పుడు భయపడకుండా తెలియజేయాలని, హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించాలని సూచించారు. ఫోన్లకు దూరంగా ఉంటూ క్రీడలు, చదువుపై దృష్టి పెట్టాలని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరాలపై 1930, ఉచిత న్యాయ సలహాల కోసం 15100 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలని తెలిపారు. విద్యార్థుల స్వీయరక్షణ నృత్య ప్రదర్శనను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.రజిని, బాలయ్య, టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతోనే పేదలకు సొంతింటి కల సాకారం



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: కాంగ్రెస్ ప్రజాపాలనతోనే పేదలకు సొంతింటి కళ సాకారమవుతుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంటా అంజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో లింగాల భూదమ్మ బాల్‌రాజు నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న సందర్భంగా ఆమే మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక పేదోడికి ఇళ్లు ఇచ్చిన పాపానపోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఎన్ని కల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కోటిగా అమలు చేస్తున్నట్లు ఆమే తెలిపారు. ఇప్పటికే అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ, ఉచిత బస్సుసౌకర్యం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంపల్లి కరుణాకర్, జిల్లా కార్యదర్శి ఇమ్మడి శివ లక్ష్మి, మైనార్టీ నాయకులు అజీస్, వైశ్య సంఘం నాయకులు అమర రాము, పార్టీ నాయకులు దండే వెంకటేష్, నర్సరాములు, మాందాపూర్, పలుగుగడ్డ గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేశం, నరేష్,గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి



ప్రజాపక్షం /అల్లాదుర్గం : మండల పరిధిలో గల బహిరన్ దిబ్బ, వెంకట్రావుపేట్ గ్రామలలో పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినోపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ, రాబోయే రబీ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి పంట సాగు చేయవద్దని, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని శనగ, కుసుమ, పెసర, మినుము వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. పంట మార్పిడి పాటిస్తూ, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం జలసిరి కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఓపెన్ నల్ల పైపులకు ఆన్ ఆఫ్ క్యాపులు బిగించారు. రైతులు పశువుల నీటి తొట్లు బోరు బావుల దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ డిఈఈ భాస్కర్ రెడ్డి, ఏపీవో సుధాకర్, వెటర్నరీ, డాక్టర్ మౌనిక, గ్రామ సర్పంచులు వీరన్న, శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 7 రోజుల పాటు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు...

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయంలో నేటి నుండి 7 రోజుల పాటు వారోత్సవాలు జరుగుతాయి అని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. శుక్రవారం జ్యోతి ప్రజ్వలన ద్వారా వారోత్సవాలు ప్రారంభమవుతాయని అనేక కార్యక్రమాలు ఏడు రోజులు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కదాంట్లో విద్యార్థులు యువకులు పాల్గొనాలని పాల్గొన్న వారికి చివరి రోజు బహుమతులు ప్రధానం చేస్తామని వారు పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రంల్లో లారీల కొరత



ప్రజాపక్షం/నిజాంపేట : కర్షకునికి ధాన్యం పండించడం ఎంత కష్టమో తరలించడం కూడా అంతే కష్టంగా మారింది. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నప్పటికీ, లారీలు కేంద్రానికి రావడం లేదని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు ప్రారంభమైనప్పటి నుంచి ఒకే లారీ వచ్చిందని, ధాన్యం బస్తాలు సుమారు 1000 నుండి 1500 వరకు కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నాయని, నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని పై వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

నిండు ప్రాణం కాపాడిన పోలీసులు



ప్రజాపక్షం/వెల్దుర్తి : కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించగా, సకాలంలో స్పందించిన పోలీసులు అప్రమత్తతతో అతడి ప్రాణాలను కాపాడారు. వివరాల్లోకి వెళితే.. మెదక్ జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి లోని కోటకింద వాడలో సంతోష్ అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా ఇంట్లో తలుపులు వేసుకొని ఉరివేసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఈ ఘటనపై డయల్ 112కు సమాచారం అందడంతో వెంటనే స్పందించిన పోలీస సిబ్బంది రమేష్, హోంగార్డు మైసయ్య హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇంట్లో ఉరివేసుకున్న స్థితిలో ఉన్న సంతోష్‌ను గమనించిన పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమయస్ఫూర్తితో చీరను కత్తిరించి అతడిని కిందకు దించి ప్రాణాపాయం నుంచి రక్షించారు. సమయానికి స్పందించి, ఎంతో అప్రమత్తతతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన పోలీస్ సిబ్బంది రమేష్, హోంగార్డు మైసయ్యల సేవలను స్థానికులు అభినందించారు. పోలీసుల తక్షణ స్పందన, మానవీయతపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాపక్షం/కొండాపూర్ : లయన్స్ క్లబ్ సంగారెడ్డి ఆదర్శ పుర్వాధ్యక్షులు పర్యాద రామకృష్ణారెడ్డి దాతృత్వంలో గొల్లపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025 26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు పోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆదారపడి ఉందని అన్నారు.ప్రతి బావంతులైన విద్యార్థులకు ప్రోత్సతహించడం ద్వారా మరింత మంది విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ ప్రియాంక, నర్సింలు, వార్డు సభ్యులు ఎల్లయ్య, నవనీత, వీరారెడ్డి, రామాగౌడ్, దావిద్, క్లబ్ అద్యక్షులు విజేందర్ రెడ్డి , జిల్లా చైర్మన్ రామప్ప, సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీదర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు గ్రామంలో ముందస్తు కార్యాచరణ

ప్రజాపక్షం/మనోహరాబాద్ : రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని మనోహరాబాద్ మండలంలోని కాళ్ల కల్ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ మద్దూరి నవ్య నాగ రాజుగౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి, ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ప్రీతి రెడ్డి,ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. గ్రామ ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు, రైతు లకు అవసరమైన సాగునీటి వనరులను మెరుగుపరిచే దిశగా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో తాగునీటి సరఫరా వ్యవ



స్థను పటిష్టం చేయడం, విద్యుత్ సరఫరాలో అంతరా యాలు లేకుండా చూడటం, వర్షపు నీటిని భూగర్భం లోకి ఇంకించేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం చేప ట్టడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ మేరకు గ్రామంలో ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారా నికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధి కారులకు సూచించారు. గ్రామంలో తాగునీటి సమ స్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు వారు తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమం, రైతుల శ్రేయస్సు, గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తు న్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ఈవో నరసింహులు, వివిధ శాఖల మండల అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతోనే పేదలకు సొంతింటి కల సాకారం



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: కాంగ్రెస్ ప్రజాపా లనతోనే పేదలకు సొంతింటి కళ సాకారమవు తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్య క్షులు తూంకుంటా అంక్షారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో లింగాల భూదమ్మ బాల్‌రాజు నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న సందర్భంగా ఆమే మాట్లా డారు. ఇప్పటికే అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ, ఉచిత బస్సుసౌకర్యం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా లాంటి ఎన్నో సంక్షేమ పథ కాలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభు త్వందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంపల్లి కరుణాకర్, జిల్లా కార్యదర్శి ఇమ్మడి శివలక్ష్మి, మైనార్టీ నాయకులు అజీస్, వైశ్య సంఘం నాయకులు అమర రాము, పార్టీ నాయకులు దండే వెంక టేష్, నర్సరాములు, మాందాపూర్, పలుగుగడ్డ గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేశం, నరేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

ప్రజాపక్షం/బెజ్జంకి : మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వ హించారు.ఈ సంధర్భంగా విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో పాఠాలు భోధిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోనాల పద్మ, ప్రధానోపాధ్యా యురాలు నారజ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్ శివారులో తాజ్ దాబా-02 ప్రారంభం

ప్రజాపక్షం/సంగారెడ్డి : సంగారెడ్డి నియోజక వర్గ ంలోని మల్కాపూర్ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన తాజ్ దాబా 02 ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రబాకర్ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దాబా నిర్వా హకులు ఎమ్మెల్యే చింత ప్రబాకర్ ను ఘనంగా సన్మానించారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాదించాలని వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని చింతప్రబాకర్ ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎస్.కె .రషీద్, జీవి శ్రీనివాస్, కసిని శ్రీకాంత్, విఠల్, అజీమ్, చిన్న అఖిల్, పాల్గొన్నారు.

రైతుల సహనాన్ని పరీక్షించొద్దు.. కొనుగోళ్లలో జాప్యం ఎందుకు?

ప్రజాపక్షం/చేర్యాల : రైతులు ధాన్యాన్ని కల్లాలకు తీసు కొచ్చి రోజుల తరబడి ఎదురుచూస్తున్నా ఇప్పటివరకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం చేర్యాల పట్టన కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో పల్లా మాట్లాడుతూ, వ్యవసాయానికి నీరు, విద్యుత్ కొరతతో రైతులు ఇబందులు పడుతుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం రాజకీయ విమర్శలకే పరిమితమవు తున్నారని మండిపడ్డారు. తోణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రైతుల సహ నాన్ని పరీక్షించొద్దని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, మిల్లులకు ట్యాగింగ్ పూర్తి చేయడంతోపాటు సన్న వడ్ల బోనస్‌పై జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే



పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. దళారులు సిండికే ట్‌గా మారి ధాన్యం ధరలు తగ్గిస్తున్నారని, రైతులు తొందర పడి తక్కువ ధరకు విక్రయించవద్దని సూచించారు. తపాసు పల్లి నుంచివరి ఆయకట్టు వరకుసాగునీరు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అరుణ బాల నర్సయ్య, వైస్ చైర్మన్ మేడివెట్టి ఉమా శ్రీధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష...

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్ది పేట త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరి ధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి,వారిని కోర్టులో హాజరుపర చగా న్యాయస్థానం ఇద్దరికీ జైలు శిక్ష విధించించినట్లు సిద్ది పేట త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మి బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాల నడిపిన ఒక వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష,మరోకరికి 3 రోజుల జైలు



శిక్ష విధించించినట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడి పితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కోర్టు ద్వారా జైలు శిక్షలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా బాధ్య తాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

హరీష్‌రావుపై తప్పుడు ఆరోపణలు సిగ్గుచేటు...

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: తెలంగాణ రక్షణ సేన అధ్య క్షురాలు కవిత మాజీ మంత్రి సిద్దిపేట ఎంఎల్ఏ తన్నీరు హరీష్‌రావుపై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచే టని,హరీష్ రావుపై విమర్శలు చేయడం అంటే సూర్యునిపై ఉమ్మివేసినట్లేనని బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు మెరుగు మహేష్ మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్‌వి నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ లిక్కర్ స్కామ్‌లు చేసే కవిత ప్రజా స్కీములు అమలు చేసే హరీష్ రావుపై బురద చల్లడం సరి కాదు అన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సొంత భవనంలోకి మారిన తర్వాత ఆ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్న అవన్నీ పట్టించుకోకుండా బిఆర్ఎస్ నాయకులను తిట్టడమే పనిగా కవిత పనిచేస్తుందన్నారు.



ఒక స్నేహితురాలిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేటకు వస్తున్నందుకు సన్నాహక సమావేశంగా సిద్దిపేటలో కవిత కార్యాలయ భూమి పూజ అనే సాకుతో మీడియా సమా వేశం నిర్వహించిందన్నారు. కెసిఆర్‌కు ఒక హనుమంతు డిలా పనిచేసిన హరీష్ రావుపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఇప్పటికైనా కవిత తన తీరు మార్చు కొని ప్రజా సమస్యలపై పోరాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్‌వి నాయకులు యాద గిరి,శ్యామ్,శ్రీనివాస్ రెడ్డి,నాగరాజు పలువురు పాల్గొన్నారు.

సొంతింటి కలకు విద్యుత్ స్తంభం అడ్డు..

ప్రజాపక్షం/రామాయంపేట, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదు. క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్మాణ పనులను పర్యవేక్షించా ల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో నిరుపేదల సొంతింటి కల నెరవేరడంలేదు. మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన మాష్టి నర్సింలుకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యింది. కాగా గోడల వరకు వచ్చిన ఇంటి నిర్మాణం పనులు మద్యలోనే నిలిచిపోయాయి. పక్కనే విద్యుత్ స్థంబం ఉండడం దానికి చిన్న ట్రాన్స్‌ఫార్మర్ బుడ్డి బిగించడంతో ఇంటి నిర్మాణ పనులు కొనసాగడంలేదని బాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచు వెంకట్‌రామిరెడ్డి విద్యుత్ ఏఈ తిరుపతిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు నెరవేర్చాలని అధికారు లకు ఆదేశాలు ఉన్నప్పటికి అధికారుల నిర్లక్ష్యం మూలంగా పథకాలు మరుగున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఏఈపై ఉన్నతాదికారులకు పిర్యాదు చేస్తానన్నారు. బతుకమ్మ పండుగ వేళ విద్యుత్ దీపాల కోసం అడిగితే మంజూరు లేదని నిర్లక్ష్యపు సమా దానం చెప్పారని ఆగ్రహించారు.

కాలభైరవ స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక అందజేత..

ప్రజాపక్షం/బెజ్జంకి : మండల పరిధిలోని వడ్లూర్ గ్రామంలో ఈ నెల 24 నుండి 26 వరకు నిర్వహించనున్న శ్రీ కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ శుక్రవారం మానకొండూర్ మాజీ ఎంఎల్‌పి రసమయి బాలకిషన్‌కు ఆలయ కమిటీ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,నాయకులు లక్ష్మణ్,యాదవ సంఘం మండలాధ్యక్షులు నలువాల స్వామి యాదవ్,కల్లూరి అజయ్,ఎల శేఖర్ బాబు,కుంభం రవి,గొల్లపల్లి ఎల్లయ్య,ఆలయ కమిటీ నిర్వాహకులతో తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ పురుగుమందుల కొనుగోళ్లతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/అల్లాదుర్గం : ఆన్‌లైన్ యాప్‌లు, ఈకామర్స్ వెబ్‌సైట్లలో ఆక ర్షణీయమైన ప్రకటనలు, తక్కువ ధరల పేరుతో విక్రయించే పురుగుమం దుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండా లని వ్యవసాయ అధికారి నెలవంక సూచించారు. అధిక దిగుబడుల ఆశ చూపుతూ విక్రయించే నాణ్యత లేని



మందులతో పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరిం చారు. రైతులు గుర్తింపు పొందిన, లైసెన్సు కలిగిన దుకాణాల్లోనే పురుగుమందులు కొనుగోలు చేయాలని, తయారీ సంస్థ, బ్యాచ్ నంబర్, తయారీ, గడువు తేదీలను పరిశీలించి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారుల సలహా మేరకే సరైన మందులను నిర్ణీత మోతాదులో వినియోగించాలని తెలిపారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే సంబంధిత ఆధారాలతో వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

ఈ నెల 16న కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి కార్యక్రమం

ప్రజాపక్షం/సంగారెడ్డి : ఈ నెల 16న సోమవారం రోజు కలెక్టరేట్లో పిల్లల ప్రజావాణి కార్యక్రమం జిల్లా సంక్షేమ



అధికారి లలిత కుమారి తెలిపారు. ఇట్టి పిల్లల ప్రజావాణి కార్య క్రమం రెగ్యులర్ ప్రజావాణితో పాటు జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మారుమూల గ్రామాల నుండి ప్రాంతాలనుండి, పట్టణాల నుండి పిల్లలు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి పిల్లల సమస్యలపై పైన జిల్లా కలెక్టర్‌కు,సంబంధిత అధికారులకు (హెల్త్, విద్య,పోలీస్, రవాణా, పిల్లల సంక్షేమం) వినతి పత్రం ఇవ్వాల్సి ఉంటుందిగా పిల్లల్ని కోరుచున్నారు. పిల్లల ప్రజావాణి కార్యక్రమంలో పిల్లల ప్రజావాణికి వచ్చే పిల్లలకు ప్రత్యేక హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. వారు ఇచ్చిన వినతి పత్రాలను రికార్డు చేసి ఆ వినతి పత్రాల యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి పిఓ రత్నం చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ యాదగిరి పాల్గొన్నారు.

న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆర్‌డివోకు వినతి

ప్రజాపక్షం / హుస్నాబాద్: ఆశావర్కర్లుల న్యాయపరమైన డిమాం డ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తు తెలంగాణ ఆశావర్కర్లు యూనియన్ జిల్లా ఆధ్యక్షురాలు మేడోజు లక్ష్మి బిఆర్ ఎస్ పార్టీ ఆధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ డి వో వినతి ప్రతం ఆందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్రంలో ఉన్న ఆశావర్కర్లు న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చి వారికి న్యాయం చేస్తామని చెప్పి అధికారం చేపట్టి మూడు ఏళ్లు గడుస్తున్న ఇంత వరకు ఆశా వర్క మా సమస్యలు నెరవేర్చేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిక ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అధికారం చేపట్టి మూడు ఏళ్లు గడుస్తున్న ఆశవర్కర్లు జీతాలుపెంచకపోవడం మాకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం ప్రభుత్వం వైకరిని ఎండగట్టారు. ఇప్పటికైన ప్రభుత్వం ఆశావర్కర్లను గుర్తించి కనీస వేతనం కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా చేయకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్ల సంఘం నాయకులు సుంకరి ప్రేమలత, వేముగంటి శారద, రాధ, నిర్మాలా, సంగీత, రాజేశ్వారి, బిఆర్ ఎస్ నాయకులు విజయ, ప్రవీన్, రాజశేఖర్, తది తరులు పాల్గొన్నారు.

ముత్తంగి డివిజన్ సమగ్ర అభివృద్ధికి భారీగా నిధులు

ప్రజాపక్షం/పటాన్‌చెరు : శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ముత్తంగి డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ముత్తంగి డివిజన్ కేంద్రంలోనిమధురనగర్ గ్రాయత్రి కాలనీలలో రూ. 1.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఘనపూర్ గ్రామంలో రూ. 13 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న వార్డు కార్యాలయ ప్రహారీ గోడ నిర్మాణ పనులకు జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై శుంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తంగి డివిజన్ పరిధిలోని కాలనీలు, వార్డులలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌళిక సదుపాయాలు అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, గూడెం మదుసూదన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, చంద్రశేఖర్, రెడ్డి, కాశీ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ వైస్ ఎంపిపీ ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేరాజ్ ఖాన్ రామకృష్ణ డీఈ కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

కత్తితో దాడి చేసి యువకుడిని తీవ్రంగా గాయపరిచిన నిందితుడు

ప్రజాపక్షం/సంగారెడ్డి : సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కత్తితో దాడి చేసి యువకుడిని తీవ్రంగా గాయపరిచిన కేసులో నిందితుడికి మూడేళ్ల సాదారణ జైలు శిక్ష విధిస్తూ న్యాయ స్థానం తీర్పు వెల్లడించింది. వివరాలలోనికి వెళితే తేది 2.11.2019 రాత్రి సుమారు 8 గంటల సమయంలో సంగారెడ్డి గంజ్ మైదాన్ స్టేజ్ వద్ద షేక్ పాదుల్లా (18) తన స్నేహితుడు ఫేక్ ఫయాజ్ తో కలిసి కూర్చుని ఉన్నారు. ఈ ఘటన పై బాదితుడు పిర్యాదు మేరకు సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం 276 /2019 ఐపిసి సెక్షన్లు 308(2) 504,323 కింద కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు అనంతరం సాక్ష్యాదారాలను సేకరించి పూర్తి చేసి న్యాయ స్థానంలో చార్జీషీటు దాఖలు చేయడం జరిగింది. ఈకేసులో సమర్థ వంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ భి.రాములు, దర్యాప్తు అధికారులు ఇన్స్పెక్టర్ డి. వెంకటేష్, ఎస్ఐ పి లక్ష్మారెడ్డి, ప్రస్తుత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ పి.రామనాయుడు, కోర్టు డ్యూటీ అధికారులు లైజనింగ్ అధికారి సత్యనారాయణ ఎస్ఐ కేసు దర్యాప్తు , విచారణలో సహకరించిన పోలీసు సిబ్బంది ని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ అభినందించారు.

మంత్రి హరీష్ పై... నిరాధార ఆరోపణలు చేస్తున్న కవిత కనుమరుగు కాక తప్పదు



ప్రజాపక్షం/గజ్వేల్ : సిద్దిపేటలో పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత మాజీ మంత్రి హరీష్ రావుపై చేసిన వ్యాఖ్యలు రేవంత్ రెడ్డి స్క్రిప్ట్ లో భాగంగానే చేశారని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కవిత కన్న తండ్రి కెసిఆర్ ను, రాజకీయ జన్మనిచ్చిన బీఆర్ఎస్ పార్టీని వదిలిన రోజే తెలంగాణ ప్రజలు కవితను మర్చి పోయారని అన్నారు. తన వ్యక్తిగత స్వార్థం కోసం రేవంత్ రెడ్డి కుట్రలో పావుగా మారిన కవిత కేపలం బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో పలుచన చేసే విధంగా బిఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 19 వ తారీకున జరిగే మీటింగ్ కు ఎజెండా సెట్ చేసే విధంగా కవిత మాట్లాడడంతోనే ఆమె సిఎం రేవంత్ రెడ్డి చేతిలో కీలుబొమ్మగా మారినట్లు అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. నిమ్స్ ఉద్యోగుల పీఎఫ్ గురించి మాట్లాడుతూ, రూ.25 కోట్లు దారి మళ్లాయని మాట్లాడిన తానే రూ 100 కోట్ల కుంభకోణం జరిగిందని సంబంధం లేని అంశాలు ప్రస్తావించారని చెప్పారు. తన వ్యక్తిగత మనుగడ కోసం బిఆర్ఎస్ పై కవిత మాట్లాడినంత మాత్రాన వాటిని పట్టించుకునే వారు ఎవరూ లేరని, సిద్దిపేట గడ్డ చాలా చైతన్యవంతమైన ప్రాంతమని ఆమె ఎంత బురద చల్లే ప్రయత్నం చేసినా హరీష్ రావు నిజాయితీ, నిబద్ధత, సమర్థత సిద్దిపేట ప్రజలకు బాగా తెలుసని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అహ్మదీపూర్ సర్పంచ్ బ్యాగరి ప్రభాకర్, నేతలు పాల రమేశ్ గౌడ్, శివకుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

19న జరిగే సిఎం బహిరంగ సభ స్థలిని క్షేత్ర స్థాయిలో పరిశీలన

ప్రజాపక్షం/సిద్దిపేట : జిల్లాలో నవంబర్ 19 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సభా వేదిక ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. భారీ బహిరంగ సభ ప్రాంగణానికి ముందుగా అనుకున్న జిల్లా కేంద్రం నాగదేవత గుడి నుండి సిరిసిల్ల వెళ్ళే బైపాస్ రోడ్ వెంబడి గల స్థలాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల మార్చి నాగదేవత గుడి ముందు భాగంలోని నందాల వెంకట లక్ష్మి గార్డెన్ వెనకాల బైపాస్, చిన్నగుండవెల్లి రోడ్ కి ఆనుకొని దాదాపు 16 ఎకరాల స్థలంలో ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ ప్రాంగణానికి సంబంధించిన స్థలాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. స్థలం బౌండరీలను ఫిక్స్ చెయ్యాలని సర్వే రెవెన్యూ అధికారులను, గ్రౌండ్ మొత్తం చెట్లపొదలు, పిచ్చి మొక్కలు లేకుండా డోజర్ తో శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు.



క్లీన్ చేశాక సభ వేదిక, వివిఐపి పార్కింగ్, మీడియా గ్యాలరీ, ప్రజా ప్రతినిధులు ప్రజలు కూర్చునేందుకు సిట్టింగ్ అరేంజ్మెంట్స్, బస్సులు ఇతర వాహనాల పార్కింగ్ మిగతా ప్రక్రియకు సంబంధించి ఒక మ్యాప్ ను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ మరియు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ అతి త్వరగా తయారుచేయాలని పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, ఏసిపి రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, తాసిల్దార్ హరి కిరణ్, సర్వే, పోలీస్, ఇంజనీరింగ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి



ప్రజాపక్షం/రామాయంపేట: ఎలానినో నేపథ్యంలో రైతులు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని అధికారులు రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిదిలోని కోనాపూర్, దామరచెర్వు గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమంలో బాగంగా గ్రామసభ నిర్వహించారు. తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు, అలాగే దీర్ఘకాలికంగా మంచి ఆదాయాన్ని ఇచ్చే పామాయిల్ తోటల సాగు వైపు మొగ్గు చూపాలని వివరించారు. ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకుంటూ ఆరుతడి పంటల సాగు చేపట్టడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాబాలు గడించవచ్చని, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సరళిని మార్చుకోవాలని రైతులకు దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేష్, ఎంపీడీవో షాజిలోద్దిన్, తహశీల్దార్ రజనికుమారి, వ్యవసాయాదికారి ప్రవీణ్, విద్యుత్ ఏఈ తిరుపతిరెడ్డి, గృహనిర్మాణ ఏఈ హరిత, పశుసంవర్ధక శాఖ ఏఈ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు వెంకట్‌రామిరెడ్డి, గీతాంజలి డానియల్, ఉప సర్పంచు మాలోతు బన్సీతో పాటు రైతులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

విద్యతో పాటు... క్రీడలూ ఎంతో అవసరం

ప్రజాపక్షం/గజ్వేల్ : ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్‌లో ఛాంపియన్స్ క్వాడ్2026 ఇంటర్ స్కూల్ క్రీడా పోటీలు నిర్వహిస్తుండగా, శుక్రవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిద్దిపేట స్కూల్ గేమ్స్ ఫడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, మార్చ్‌ఫాస్ట్ అనంతరం క్రీడా పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం, గెలుపొందాలనే పట్టుదల పెరుగుతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం తరపున స్కూల్ గేమ్స్ ఫడరేషన్ ప్రతి విద్యార్థిని క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తోందని, అయితే ప్రతి విద్యార్థి అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. సెయింట్ మేరీస్ యాజమాన్యం ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సెయింట్ మేరీస్ విద్యానికేతన్ (సిబిఎస్ఈ), సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్ (ఎస్ఎస్సీ), జిజ్ఞాస హైస్కూల్, గజ్వేల్, సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్, తుర్కపల్లి పాఠశాలలు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని అన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో వెయ్యి మంది విద్యార్థులు పాల్గొంటున్నారని, అథ్లెటిక్స్, ఖోఖో, కబడ్డీ, బాస్కెట్‌బాల్, వాలీబాల్ తదితర క్రీడల్లో పోటీ వారు పడనున్నారని తెలిపారు. పీడీ రవి కుమార్ మాట్లాడుతూ, సెయింట్ మేరీస్ ఛాంపియన్స్ క్వాడ్ అంతర్ పాఠశాల క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ థామస్ రెడ్డి, ప్రిన్సిపల్ కాట రాయప్ప తదితరులు పాల్గొన్నారు.



భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్‌చెరు



ప్రజాపక్షం/పటాన్‌చెరు : భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా పటాన్‌చెరు నియోజకవర్గం నిలుస్తోందని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఉత్తర భారతీయులు ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజను పురస్కరించుకొని శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోన మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పటాన్‌చెరు, ఇస్నాపూర్, పాశమైలారం, బొల్లారం , రామచంద్రాపురం, అమీన్‌పూర్, గుమ్మడిదల, బొంతపల్లి, ఖాజీపల్లి, తదితర ప్రాంతలలో నివసిస్తున్న 50 వేల మంది ఉత్తర భారతీయులకు 10 లారీల చెరుకును సొంత నిదులతో కొనుగోలు చేసి ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో సైతం తగు ప్రాదాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా పటాన్‌చెరు సాకి చెరువు కట్టపైన ఛట్ పూజ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, విజయ్ కుమార్ వెంకటేష్, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు...



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్ధిపేట పట్టణంలోని మెరిడియన్ లోకల్ బ్రాంచ్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రీచిల్డ్రన్స్ డే వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం ప్రతి చిన్నారి కలలను గౌరవించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని గుర్తుచేసే ప్రత్యేకమైన రోజు అని తెలిపారు. మెరిడియన్ లోకల్ బ్రాంచ్‌లో ప్రీచిల్డ్రన్స్ డే వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనుశ్రీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి 20వరకు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాపక్షం/సంగారెడ్డి : 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 14వ తేది నుంచి 20వ తేది వరకు సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు పోటీలు, నిర్వహించనున్నట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కార్యదర్శి మనోజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 వ తేది ఉదయం 11 గంటలకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామాదర్‌రాజనర్సింహ ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నతాదికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. వారోత్సవలాలో భాగంగా నవంబర్ 14 న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవం బాలల దినోత్సవం నిర్వహిస్తారు. నవంబర్ 15 నపుస్తక ప్రదర్శన, 16న జునియర్స్, సీనియర్స్ విభాగాల్లో వ్యాస రచనల పోటీలు, 17న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర 18న విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, 19న మహిళా దినోత్సవ కార్యక్రమం ఉంటుందని, నవంబర్ 20 వ తేది వివిధ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం వారోత్సవాల ముగింపు సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా కేంద్ర గ్రాంథాలయంలో నిర్వహించే జాతీయ గ్రంథాలయవారోత్సవాల్లో విద్యార్థిని విద్యార్థులు యువత , మహిళలు అదిక సంఖ్యలో పాల్గొని వివిద పోటీల్లో తమ ప్రతిభను చాటుకోవాలని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

వరి విత్తనాల విక్రయాలు నిషేధం..

ప్రజాపక్షం/రామాయంపేట: ప్రస్తుత ఎలానినో పరిస్థితుల కారణంగా వర్షపాతం చాలా తక్కువగా ఉండడం, భూగర్భజలాలు అడుగంటిపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరి విత్తనాలు విక్రయించరాదని తహశీల్దార్ రజనికుమారి, వ్యవసాయాదికారి ప్రవీణ్‌లు డీలర్లకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎరువుల దుఖాణాల్లో తనిఖీలు చేసి వరి విత్తనాలు విక్రయించరాదని ఒకవేల నిబందనలు ఉల్లంఘించి విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాలు లేకపోవడంతో వరినారు పోసే పరిస్థితి కూడా లేనందున సన్నరకం, దొడ్డు రకం ఇలా ఏరకమైన వరి విత్తనాలు విక్రయించవద్దన్నారు. కేవలం ప్రభుత్వ నిబందనల ప్రకారం లైసెన్స్ కలిగి, అనుమతి ఉన్న సర్టిఫైడ్ విత్తనాలను మాత్రమే విక్రయించాలని డీలర్లకు సూచించారు. రైతులు కూడా సర్టిఫైడ్ విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులు కోరారు. ఈకార్యక్రమంలో ఏఈవో ప్రవీణ్, ఆర్ఐ గోపితో పాటు తదితరులు ఉన్నారు.